క్లుప్తంగా

చేప పిల్లల పంపిణీ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని పలు గ్రామాల చెరువులకు మత్స్యశాఖ అధికారులు ఆదివారం చేప పిల్లలను పంపిణీ చేశారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లక్ష్మాపూర్, తిమ్మాపూర్, సోమార్‌పేట్ తదితర గ్రామాల పరిధిలోని 26 చెరువులకు సంబంధించి 89 వేల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు. మత్స్యశాఖ అధికారులు సురేష్, నరేష్, తదితరులున్నారు.

అడ్లూర్‌ఎల్లారెడ్డిలో చెక్కు..



సదాశివనగర్(ఎల్లారెడ్డి): అడ్లూర్‌ఎల్లారెడ్డిలో రాములు అనే రైతు ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబానికి ఆదివారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. సర్పంచ్ పైడి జానకి జనార్ధన్, ఎంపీటీసీలు సంకిరి లక్ష్మి రాజలింగం, ఎడ్ల రేణుకా నర్సింలు, పాల్గొన్నారు.

కోడెదూడల బహూకరణ



భిక్కనూరు: రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్‌రెడ్డి కుటుంబం వేములవాడ రాజరాజేశ్వరాలయానికి రూ.46 వేల విలువైన రెండు కోడెదూడలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామివారికి కోడెదూడలను అందించడం ఆనందంగా ఉందన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నరేందర్



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆదివారం నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా లింగంపేటలో పనిచేసి బదిలీపై 2018లో కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లారు. అక్కడి నుంచి పదోన్నతిపై బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లారు. తిరిగి లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.

రక్తదాన శిబిరం



బాన్సువాడ: మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని ఆదివారం బాన్సువాడలో రక్తదాన శిబిరం నిర్వహించారు. హ్యూమానిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాన్ని కాపాడిన వారవుతారని అన్నారు. ఫౌండేషన్ మార్గదర్శకులు మౌలానా రిజ్వాన్, అధ్యక్షులు షకీల్, బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ శివదాస్, తదితరులు ఉన్నారు.

కేటీఆర్ సభ ఏర్పాట్ల పరిశీలన



బాన్సువాడ: బాన్సువాడకు ఈ నెల 4న మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆదివారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరిశీలించారు. మల్టీ జనరేషన్ పార్కు, చిల్డ్రన్ పార్కు, మున్సిపల్, ఆర్డీవో కార్యాలయ భవనాలను మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం వీక్లీ మార్కెట్‌లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, జుబేర్ ఉన్నారు.

మొండిసడక్-నర్సాపూర్ జీపీ తనిఖీ

గాంధారి(ఎల్లారెడ్డి: మొండిసడక్-నర్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆదివారం ఎంపీడీవో సతీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఊరూరా 'స్వచ్ఛతా హీ సేవా'



జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో..



ఎర్రకుంటతండా పల్లెప్రకృతివనంలో..



దోమకొండలో..



తాడ్వాయిలో..



గాంధారిలో.. జెడ్పీటీసీ శంకర్ నాయక్, సర్పంచ్ సంజీవు



భిక్కనూరులో వీధులు శుభ్రం చేస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. భారతదేశాన్ని చెత్త రహిత దేశంగా మలచాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులను భాగస్వాములుగా చేసి పరిసరాలను శుభ్రం చేయడానికి ప్రభుత్వం పూనుకుంది. కార్యక్రమంలో భాగంగా రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రోడ్లు, పార్కులు, మురికి కాలువలు, తదితర ప్రాంతాలను శ్రమదానంతో శుభ్రం చేశారు. ర్యాలీలు తీసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



తాడ్కోల్‌లో ..



సదాశివనగర్‌లో ..



లింగంపేట కస్తూర్బా గురుకుల పాఠశాలలో ..



పోసానిపేటలో..



జనగామలో..



ఎల్లారెడ్డిలో.. మున్సిపల్ సిబ్బంది



సంగంలో.. ఎంపీపీ పార్వ్య విఠల్



నస్రుల్లాబాద్ రామాలయం వద్ద బీజేపీ కార్యకర్తలు



సరంపల్లి పాఠశాల ఆవరణలో ..

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ఇస్తున్నాం

- ఎమ్మెల్యే హన్మంత్ సింధే



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సింధే

మద్నూర్(జుక్కల్): గ్రామాల్లో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించామని ఎమ్మెల్యే హన్మంత్ సింధే పేర్కొన్నారు. డోంగ్లీ మండలంలోని పెద్ద టాక్లీలో పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. వారికి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు గాయక్‌వాడ్ విలాస్, ఉప సర్పంచ్ యాదవ్‌రావ్ పటేల్, గ్రామ అధ్యక్షుడు అహ్మద్ హుస్సేన్, తదితరులున్నారు.

వృద్ధులకు ఘన సత్కారం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వృద్ధులను నాగిరెడ్డిపేట తహసీల్ కార్యాలయంలో ఆదివారం స్థానిక తహసీల్దార్ మహేందర్‌కుమార్ ఘనంగా సన్మానించారు. 20 మంది వృద్ధులను ఈ సందర్భంగా శాలువాలు కప్పి సత్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ రాందాస్, ఆర్ఐ ప్రసాద్, కిరణ్ పాల్గొన్నారు.

బాన్సువాడను జిల్లాగా ప్రకటించాలి

బాన్సువాడ : బాన్సువాడను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి పైడిమల్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాన్సువాడ నియోజకవర్గానికి దగ్గరగా జుక్కల్, నారాయణ్‌ఖేడ్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలు ఉంటాయని, బాన్సువాడను జిల్లాగా ఏర్పాటు చేస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, వైద్యపరంగా బాన్సువాడ ఎంతో అభివృద్ధి చెందిందని, జిల్లా కేంద్రం కోసం గతంలో రిలే నిరాహార దీక్షలు కూడా చేశామని అన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు చిదరి సాయిలు, కోనాల గంగారెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, శంకర్‌గౌడ్, అశ్విన్, రాము, కొండని గంగారాం, వెంకట్, సాయిరెడ్డి, అంజయ్య, బాల్‌రాజ్ తదితరులున్నారు.



బాన్సువాడలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

కల్లు సీసా ధర పెంచడంపై ఆందోళన

మద్నూర్(జుక్కల్): కల్లు సీసా ధరపై రూ.5 పెంచడంతో మద్నూర్ మండల కేంద్రంలో ఆదివారం కల్లుప్రియులు ఆందోళన చేపట్టారు. ఇంత వరకు కల్లు సీసా ధర రూ.10 ఉండగా సీసాకు రూ.5 పెంచడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో లాగా నాణ్యమైన కల్లు విక్రయించడం లేదని ఆరోపించారు. కృత్రిమంగా కల్లు తయారు చేసి అందులో మత్తు రావడానికి కెమికల్ కలిపి కల్లు తయారు చేస్తున్నారని వారు విమర్శించారు. పెంచిన ధర తగ్గించాలని లేదంటె మద్నూర్‌లో కల్లు దుకాణాలు మూసివేయాలని వారు పేర్కొన్నారు. కల్లు డిపో యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడంపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు.



మద్నూర్‌లో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

అధికారులపై చర్యలు తీసుకోవాలి



సాయికృష్ణను పరామర్శిస్తున్న సిద్ధిరాములు

కామారెడ్డి టౌన్: అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఎల్ఎఫ్ జిల్లా నాయకుడు వడ్ల సాయికృష్ణను పరామర్శించారు. అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం పోరాటం చేస్తున్న వడ్ల సాయిని కామారెడ్డి ఆర్ఐ పోలీసులతో దాడి చేయించారని ఆయన ఆరోపించారు. తక్షణమే విచారణ జరిపి ఆర్ఐ, పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగామణి, రేణుక, గురుమూర్తి, తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



షబ్బీర్ అలీ సమక్షంలో చేరుతున్న సభ్యులు

బీబీపేట: కోనాపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు ఆదివారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుతారి రమేష్, సలీం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మండలం పులిగుండుతండాలో..



కాంగ్రెస్‌లో చేరిన వారితో కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ: పులిగుండుతండాకు చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. నేతలు రాందాస్, శంకర్, దేవిసింగ్, రమేష్, సీతారం, సాంబ, గురునాథ్, తులసీరామ్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన ఇసాయిపేట గ్రామస్తులు

మాచారెడ్డి: పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ మహిళా యువజన సంఘాల నుంచి 250 మంది మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు బాల్ చంద్రం, ప్రధాన కార్యదర్శి రాజగౌడ్, కామటి శేఖర్, ఆయిండ్ల రాము, సింగిల్ విండో చైర్మన్ పూల్ చంద్ నాయక్, మద్దెల రాజు, నారాయణ ఉన్నారు.

ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



లింగంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



గోపాల్‌పేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల కేంద్రంలో ఆదివారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పెద్ద మజీదు నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. స్థానిక మజీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నాగిరెడ్డిపేటలో ..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేటలో ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు. నాగిరెడ్డిపేట, గోపాల్‌పేట గ్రామాలకు చెందిన ముస్లింలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మైనార్టీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని జామియా నిజామియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు మైనార్టీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. రజాక్, శేకావత్ ఉన్నారు.



వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు

కొనసాగుతున్న రోడ్డు పనులు



బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసింది. వారం రోజుల నుంచి పనులు కొనసాగుతున్నాయి. రోడ్డు వెడల్పుతో ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి. ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ఎమ్మెల్యే హన్మంత్ సింధే భరోసా కల్పించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల స్థలాలు ఇస్తాము.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాధితులకు గతంలోనే ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. స్థలాల కోసం 12 ఎకరాల భూమి చదును చేస్తున్నారు.

4న మున్నూరుకాపు సంఘం జిల్లా భవన ప్రారంభోత్సవం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి వైద్య కళాశాల సమీపంలో కొత్తగా నిర్మించిన మున్నూరుకాపు సంఘం జిల్లా భవనాన్ని ఈనెల 4న 2 గంటలకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రారంభిస్తారని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిండ్ల అంజయ్య, పెట్టుగాడి అంజయ్యలు తెలిపారు. మున్నూరుకాపులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

దోమకొండ: మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయంలో ఈ నెల 15 నుంచి 24 వరకు జరుగనున్న దసరా నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్ కోరారు. ఆదివారం ఆలయంలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ నల్లపు అంజలి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోట సదానంద, ఎంపీటీసీ కదారి రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు శేఖర్

కళ్లకు గంతలు కట్టుకుని ఆశావర్కర్ల నిరసన



ఎల్లారెడ్డిలో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

ఎల్లారెడ్డి/బీబీపేట/భిక్కనూరు: కళ్లకు గంతలు కట్టుకుని ఆశావర్కర్లు ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కనీస వేతనం రూ.18 వేలు, చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె విరమించబోమని వారు స్పష్టం చేశారు. ఎల్లారెడ్డి, బీబీపేట తహసీల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేశారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు భిక్కనూరులో వినతిపత్రం అందజేశారు.



భిక్కనూరులో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం చెల్లించాలని జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె ఆదివారం కూడా కొనసాగింది. ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అంగన్‌వాడీలు రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వేడుకున్నారు. అప్పటి వరకు సమ్మె విరమించబోమని స్పష్టం చేశారు. పలువురు వారికి మద్దతు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



దోమకొండలో రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు



నస్రుల్లాబాద్‌లో..



లింగంపేట మండల కేంద్రంలో..

నాగిరెడ్డిపేటలో..



అంగన్‌వాడి టీచర్ మృతికి సంతాపంగా బీబీపేటలో మౌనం పాటిస్తూ..